***Calling People to God***
***(Telugu)***

# సందేశ కార్యము




మూలం

మౌలానా వహిదుద్ధీన్ ఖాన్

అనువాదం

M.D. గౌస్ మార్య

DAWAT ILALLAH

(Telugu)

# సందేశ కార్యం

(దావత్)

మూలం

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం

ఎం.డి. గౌస్ మౌర్య

Telugu Translation by
**MD GOUSE MOURYA**
Contact:9533413339

No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language

**First Edition: 2022**

**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india
**Contact : 9394003049, 9573522690**

# అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

ఖురాన్ లోని సూరె బకరా లో ప్రవక్త ముహమ్మద్ అనుచర సమాజాన్ని ఉమ్మతె వసత్ (2:143) అని పిలవడం జరిగింది. అంటే మధ్యస్థ సమాజం (middle community) అని అర్థం. అంటే, అటు మహమ్మద్ ప్రవక్తకు ఇటు సాధారణ ప్రజానీకానికి మధ్యలో ఉన్న వారు అని అర్థం. దైవ ప్రవక్త ద్వారా అందిన దైవ మార్గదర్శకాలను ప్రతి తరానికి ఈ అనుచర సమాజం చేరవేయాలి. ఈ ఖురాన్ వాక్యంలో వసత్ అనే పదం వాడుక అర్థంలో కాకుండా వాస్తవ అర్థంలో వాడడం జరిగింది. ఈ వాక్యంలో ఉమ్మెతె వసత్ అనే పదం ముహమ్మద్ అనుచర సమాజ మిషన్ లేదా అది నిర్వర్తించాల్సిన సందేశ బాధ్యతను సూచిస్తుందే గానీ మరే విధమైన నర్మగర్భంగా ఉన్న ఘనతను తెలియజేయటం లేదు.

ఈ వాక్యం లో మొహమ్మద్ అనుచర సమాజ అంతర్గత లక్షణాలు తెలుపలేదు. కానీ, దాని బాహ్య బాధ్యతను వ్యక్తపరచడం జరిగింది. దేవుని సృష్టి ప్రణాళిక (creation plan of God) గురించి జనాలకు తెలియజేయడమే ఆ బాధ్యత. ప్రతి కాలంలోనూ, ప్రతి తరంలోనూ ఈ బృహత్ సందేశ కార్యాన్ని ఉమ్మత్ నిర్వర్తిస్తూ

ఉండాలి. ఈ కార్య నిర్వర్తన తోనే ముస్లిం సమాజం వాస్తవ రూపంలో ఉమ్మతె ముహమ్మదీ అవుతుంది.

ఈ నిర్వర్తనలో ముస్లిం సమాజానికి మూడు స్థాయిలు ఉన్నాయి. ముస్లిం సమాజంలోని ప్రతి వ్యక్తి తన సామర్థ్యాలకు అనుగుణంగా ఆ మూడింటిలో నుండి ఏదో ఒక దానిలో తాను సందేశ దాత అనే స్థాయి నిరూపించుకోవాలి. ఏ వ్యక్తులు అయితే ఈ పని చేయరో, వారి ఇతర ధర్మాచరణలు దేవుని దృష్టిలో విలువ లేనివి అవుతాయి. ఈ విషయంలో దేవుని కొలమానం దైవ ప్రవక్తకు, ప్రవక్త సమాజానికి ఒకే విధంగా ఉంది.

దీనిలో ప్రాథమిక స్థాయి సంకల్పం. దీనిని షరియత్ పరిభాషలో నియ్యత్ అని అంటారు. ఇతమిత్థంగా సందేశ కార్యక్రమంలో సంకల్పం రూపేనా భాగస్తులు అవ్వటం. లేదా సందేశ కార్యక్రమంలో భాగస్థుడు అయ్యే సంకల్పం కలిగి ఉండటం. నియ్యత్ అంటే పదాలు వల్లించడం కాదు. నియ్యత్ అంటె హృదాంతరాల పర్యంతం తపించిపోవటం. ఇతర జాతుల మార్గదర్శకత్వానికి ప్రతి విశ్వాసి తీవ్రమైన కాంక్ష తప్పనిసరిగా కలిగి ఉండాలి. వారి మార్గ విహీనతను చూసి ప్రతి విశ్వాసి తల్లడిల్లి పోవాలి. తన ఏకాంతంలో వారి మార్గదర్శకానికై ప్రార్థన చేయాలి. అందులో అతని ఆసక్తి ఎంతగా ఉండాలంటే దీని గురించి ఆలోచించి నంతనే అతను కన్నీటి పర్యంతం అవ్వాలి.

రెండవ స్థాయి ఏమిటంటే విశ్వసించినవారు తమ అస్తిత్వం సందేశం మార్గంలో ఏ విధంగానూ అడ్డంకి కాకుండా చూసుకోవాలి. జనాల హృదయాల్లో ఇస్లాం పట్ల ద్వేషం, ఏవగింపు కలిగించే పనులు చేయకూడదు. సందేశ దాత, సందేశ గ్రహీతల నడుమ ఉద్రిక్తత పెంచే ప్రతి చర్యకి పూర్తి దూరంగా ఉండాలి. ఈ యజ్ఞంలో జాతిపరంగా, ఆర్థికంగా లేదా రాజకీయంగా నష్టం భరించాల్సి వచ్చినా సరే సిద్ధంగా ఉండాలి.

ఈ మార్గంలో మూడవ అంశం నేరుగా దావత్ ఇవ్వటం. అంటే అల్లాహ్ దాసులను సత్య ధర్మం వైపు పిలవటం. దావత్ (ఆహ్వానం) మరియు తబ్లీగ్ (ప్రబోధ)

లను ఖురాన్లో సందేశ కార్యము అనటం జరిగింది. దీని అర్థం అల్లాహ్ వైపు పిలవటం. మానవున్ని తన సృష్టికర్త మరియు యజమానితో కలపటం. అల్లాహ్ వైపు పిలవడం అంటే అల్లాహ్ నేలపై మీ కొరకు జీవించే సరైన విధానం మీరు అల్లాహ్కు దాసులై ఉండటమే.

మానవునికి ప్రాపంచిక జీవితంలో రెండు వైఖరులు మాత్రమే సాధ్యం. వాటిలో ఒకటి స్వయం ఆధారిత జీవితమైతే మరొకటి దైవ ఆధారిత జీవితం. స్వయం ఆధారిత జీవితంలో అహంకారం, అసూయ, అహంభావం వంటి దుర్గుణాలు మేల్కొంటాయి. మనిషి తనకు ఏదైతే సత్యం అనిపిస్తుందో అదే సత్యమని భావిస్తాడు. తనకు ఏది అసత్యం అనిపిస్తుందో దాన్ని అసత్యం గా పరిగణిస్తాడు. దైవ ఆధారిత జీవితం దీనికి పూర్తిగా భిన్నమైనది. అది మానవునిలో ఉపాసన, వినయం మరియు జవాబుదారితనం వంటి సద్భావాలు ఉద్భవింపజేస్తుంది. మొదటి విధానంలో మనిషి స్వార్థపరుడిగా పరిణమిస్తే, రెండవదానిలో దైవభీతి కలవానిగా తయారవుతాడు.

దావత్ ఇలల్లాహ్ అంటే మనిషిని స్వయం ఆధారిత జీవితపు దుష్పరిణామాల గురించి అవగాహన కలిగించి అతనిని దైవ ఆధారిత జీవితం ఎన్నుకోవాలని పిలుపునివ్వటమే. ఈ రెండు విధాల జీవితాలను గురించి తెలుసుకునేందుకు ఖుర్ఆన్ మరియు సున్నత్ (ప్రవక్త సాంప్రదాయం) రూపంలో సురక్షితంగా ఉన్న దైవిక బోధనలే విశ్వసనీయమైన ప్రామాణిక మూలం.

**Note** :- సందేశ కార్యము కేవలం పరలోక చింతన స్వభావంతో కూడుకున్న పని. ఇది జాతీయ, ఆర్థిక లేదా రాజకీయ అంశాలతో ఎటువంటి సంబంధం లేనిది. ఇది మానవుడిని దైవం వైపు పిలిచే ఒక ఉద్యమం. సందేశ కార్యము వాస్తవానికి ఒక స్వచ్ఛమైన దైవకార్యం. కాబట్టి దీన్ని అదే స్ఫూర్తితో కొనసాగించటం తప్పనిసరి. ఆ స్పిరిట్ కాదని మరే విధంగా ప్రయత్నించినా అది సందేశ కార్యము పేరుతో జరిగినప్పటికీ అది మాత్రం సందేశ కార్యము కాజాలదు.

సందేశ కార్యము అంటే రాజకీయాల వైపు పిలవడమో లేదా జాతి సమస్యల వైపు పిలవడమో కాదు. ఇది పూర్తిగా దైవం వైపు పిలిచే ఒక ప్రక్రియ. ఇది ఒక ప్రత్యేక పద్ధతిలో అమలు పరచబడాలి.

దైవం వైపు పిలవడం దేనికి అనంటే, దేవుని సృజనాత్మక ప్రణాళిక గురించి మనిషికి అవగాహన కలిగించడమే దీని ఉద్దేశం. దేవునితో మనిషికి ఉన్న సంబంధం ఏమిటో అతనికి తెలియజేయడం. మనిషిని భవిష్యత్తులో దేవుడు ఏం చేయనున్నాడో అవగత పరచటం. ఇది మనిషికి దేవుని పరిచయం చేయించే పని. దేవుని విషయంలో మానవుడు వహిస్తున్న అశ్రద్ధను పటాపంచలు చేయడమే లక్ష్యం. అతని దాస్య జీవితం గురించి అవగాహన కలిగించి దేవుని వైపు ఆకర్షితుడయ్యేలా చేయడం. మానవుడు తన దైవాన్ని గుర్తించడమే దావత్ లేదా సందేశ కార్య లక్ష్యం. దేవుని శక్తి ముందు అతని బలహీనతను గుర్తించేలా చేయడం. గోప్యత తెరలు చిరిగి పోక ముందే అతను దేవుని గురించి పరిశీలన చేయాలి. అతను దేవుని ముందు ప్రత్యక్షంగా హాజరు కాకమునుపే పరోక్షంగా అతని దేవునికి సంబంధించిన జ్ఞానాన్ని పొందాలి.

మనిషిలో నిద్రాణంగా ఉన్న ఆత్మను తట్టి లేపడమే దావత్ ముఖ్య ఉద్దేశం. ఇది దారి తప్పిన మానవుడిని దైవం వైపు తీసుకువెళ్లి సవ్యమైన మార్గంలో ఉంచడం. విశ్వంలోని సంకేతాలలో పరివ్యాప్తమై ఉన్న దేవుని మహిమలను చూసే అంతర్ దృష్టిని జాగృత పరచి సృష్టితాల దర్పణంలో తన సృష్టికర్తను ఏ ముసుగులు లేకుండా దర్శించేలా చేయడం. సందేశ కార్యము అంటే ఒక వ్యక్తిని తన దైవంతో నేరుగా అనుసంధానం చేసుకునే సమర్థునిగా తీర్చిదిద్దడం. సందేశ కార్యము అంటే, కట్టలు తెంచుకున్న దైవ కారుణ్యం అతనికి ఆధ్యాత్మిక రీతిలో చేరుకునేలా చేయడం. సందేశ కార్యము అంటే మనిషి పూర్తి అస్తిత్వం దైవ కారుణ్యంలో తడిసి ముద్దయ్యేలా చేయడం.

మనిషి ఇహలోకంలో ఉంటూనే పరలోక జీవిగా మారటం సందేశ కార్య ఉద్దేశం. అతను ప్రాపంచిక వైభవాలలో దేవుని వైభవాన్ని గుర్తించాలి. ప్రాపంచిక వరప్రసాదాలలో స్వర్గ సుఖాలను అనుభవించడం ప్రారంభించాలి. ప్రాపంచిక కష్టాలు అతనికి నరక కష్టాలను గుర్తు చేయాలి. ప్రాపంచిక దృశ్యాలు అతనికి పరలోక వాస్తవాలను గ్రహింపజేయాలి. ఇదే దావత్ ఉద్దేశం. ఇటువంటి వ్యక్తులను

నికిలోకి తీసుకురావడంతోనే దావత్ (సందేశ కార్యం), దాయీ (సందేశ దాత)లకు సార్ధకత లభిస్తుంది.

మానవుడిని అహ్సని తక్వీం (అత్యుత్తమమైన ఆకృతి)లో పుట్టించడం జరిగిందని ఖురాన్లో పేర్కొనటం జరిగింది. ఆ తర్వాత అతన్ని పడగొట్టి అస్ఫల సాఫిలీన్ (అధమాతి అధమ స్థానం)లో పడ వేయడం జరిగిందని ఖురాన్లో చెప్పబడింది. (95:4-6). సందేశ కార్యకలాపాల లక్ష్యం మానవుడిని అతను ప్రారంభలో ఉన్న వాస్తవ స్థితి వైపు అతన్ని మళ్ళించడమే. స్వర్గం నుండి తీసివేయబడిన అతన్ని తిరిగి ఆ వైకుంఠం వైపు నడిపించటమే. దైవ కారుణ్యం నుండి దూరం అయిన వారిని తిరిగి దైవ కారుణ్య ఛాయల్లోకి చేర్చడమే.

నీటి నుండి తీసి మండుటెండలో పడవేసిన చేప వంటిది మానవుడి ఉపమానం. ఆ చేప ఎండలో నిరంతరం తపిస్తూ ఉంటుంది. దాన్ని తిరిగి నీటి వైపు మళ్ళించడమే దాని మీద చూపగల వాస్తవ సానుభూతి. మానవుడు కూడా స్వర్గపు జీవి. ఒక అసాధారణమైన ఆదర్శాన్ని కనుగొనాలనే ఆసక్తి అతనిలో చాలా వరకు కనిపిస్తుంది. ప్రతి మనిషి తన అసాధారణ ఆదర్శం (unkown ideal) వైపు పరుగులు తీస్తున్నాడు. అతను వెతుకుతున్న అసాధారణ ఆదర్శం అదేనేమో అనే భ్రమలో, అతను ప్రతిసారీ ప్రాపంచిక జిలుగు వెలుగులకు అతుక్కు పోతాడు. కానీ ప్రతిసారి అతను విఫలం అవుతాడు. ఆ సాధారణ ఆదర్శాన్ని (unknown ideal)పొందకుండానే చివరికి తను చనిపోతాడు.

ఒక సందేశ దాత తన సందేశ కార్యం నిర్వర్తించాల్సింది ఇక్కడే. మనిషి వెతుకుతున్న అసాధారణ ఐడియల్ కేవలం దేవుడు మరియు స్వర్గం తప్ప మరేమీ కాదని తెలియజేయడమే సందేశ దాతలు చేయవలసిన పని. దైవాన్ని పొందితేనే వ్యక్తి తాను వెతుకుతున్న ఐడియల్ (ideal) ను పొందినట్లే. స్వర్గాన్ని పొందాక మనిషి తాను వెతుకుతున్న ప్రపంచం తనకు దక్కిందని సంతృప్తి చెందుతాడు.

దీని ప్రకారం ప్రతి వ్యక్తి సందేశ దాత లక్ష్యమే. సందేశ దాత ప్రతి వ్యక్తి వరకూ చేరాలి. ప్రతి కన్నుపై పడ్డ తెరలను అతను తొలగించాల్సి ఉంటుంది. ఈ ప్రపంచ జనాభా ఏడు బిలియన్లు అయితే ఏడు బిలియన్ల పని చేయాల్సిందే. అతను ఏడు

వందల కోట్ల ఆత్మలను తమ దైవంతో కలపాల్సి ఉంది. ఆ ఏడు వందల కోట్ల మందిని స్వర్గ నివాసం వద్దకు చేర్చే ప్రయత్నం చేయాలి.

చీకటి ఆవరించిన జీవన మార్గాలలో దీపపు స్థంభమై నిలబడే వ్యక్తే సందేశ దాత. అతను మానవత్వాన్ని విస్మరించి ప్రయాణిస్తున్న బిడారులకు మార్గదర్శి అవ్వాలి. ఖురాన్లోని సూరె జారియాత్లో స్వయంగా దైవప్రవక్త నోటా "ఓ మానవులారా ! మీరు అల్లాహ్ వైపు పరుగెత్తండి. నేను మాత్రం ఆయన తరఫున (వచ్చి) మిమ్మల్ని స్పష్టంగా హెచ్చరించేవాణ్ణి మాత్రమే. (51:50)" అని చెప్పడం జరిగింది. ఇదే మాట ఖురాన్లో మరో విధంగా చెప్పబడింది. "ఓ మానవులారా! అల్లాహ్ను మాత్రమే ఆరాధించండి. ఆయన తప్ప ఇతరత్రా మిథ్యా దైవాలకు దూరంగా ఉండండి (16:36).

ఈ ప్రపంచంలో మానవుడు రెండు పిలుపుల నడుమ ఉన్నాడు. ఒకటి అల్లాహ్ పిలుపు అయితే, మరొకటి తాగూత్ పిలుపు. దేవుడు మంచికి మూలమై ఉన్నాడు. దేవుడు జనాలని మంచి వైపు ఆహ్వానిస్తున్నాడు. దానికి వ్యతిరేకంగా సైతాను చెడుకు మూలమై ఉన్నాడు. అతను జనాలను షిర్క్ (బహు దైవారాధన) మార్గాల వైపు ఆహ్వానిస్తున్నాడు. సైతాన్ ఉచ్చులో పడకుండా, దేవుని వైపు పరుగులు తీయటమే మనిషికి పరీక్ష.

నేడు ప్రపంచంలోని ప్రతి మనిషి ఈ రెండిటి నడుమ ఉన్నాడు. ప్రతి మనిషి నేడు ఒక అంతర్యుద్ధం ముందు నిలబడి ఉన్నాడు. దేవుని వైపు లాక్కెళ్ళే మనస్సాక్షి ఒక వైపు ఉంది. మరోవైపు అహంకారం ఉంది. అదే సైతాన్ వైపు మనిషిని తీసుకువెళ్లాలి అనుకుంటుంది. మనస్సాక్షి దేవుని ప్రతినిధి. అహంకారం సైతాన్ ప్రతినిధి.

మనిషికి మానసిక మేల్కొలుపు చేసి, అతను ఆ రెండిటి వాస్తవికతను గుర్తించే వానిగా తీర్చిదిద్దడమే సందేశ దాత చేయాల్సిన పని. అహంకారానికి కళ్ళెం వేసి మనస్సాక్షి పిలుపును బలోపేతం చేయాలి. అతన్ని సైతాన్ ప్రేరణల నుండి రక్షించబడి స్వర్గం వైపు తీసుకువెళ్ళే దైవ మార్గ నిర్దేశనం చేయాలి. ఈ సందేశ కార్యం ఇలపై జరిగే అన్ని క్రియల కన్నా ఎంతో ముఖ్యమైన కార్యం. ఇది ప్రవక్తల యజ్ఞం. ఈ పని

కోసం పూనుకున్న వారికి చాలా ప్రత్యేకమైన బహుమతులతో సత్కరించడం జరుగుతుంది.

ఖురాన్ లోని ఏడవ సూరాలో ఆరాఫ్  వాసుల ప్రస్తావన ఉంది. ఆరాఫ్ వాసులనగా ఎత్తయిన స్థానాల వారు. వారు ప్రళయ దినం నాడు ఎత్తయిన వేదికలపై నిలబెట్ట బడతారు. స్వర్గవాసులు నరకవాసుల గురించి దైవ తీర్మానం ఏమిటో చాటి చెబుతుంటారు. ఆ వాక్యాల అనువాదం ఈ విధంగా ఉంది. ''వారిరువురి మధ్య ఒక గోడ అడ్డుగా ఉంటుంది. 'ఆరాఫ్' పైన చాలామంది ఉంటారు. వారు ప్రతి ఒక్కరినీ వారి చిహ్నాలను బట్టి గుర్తుపడతారు. వారు స్వర్గవాసులను పిలిచి, ''అస్సలాము అలైకుమ్ (మీకు శాంతి కలుగుగాక)!'' అని అంటారు. ఈ ఆరాఫ్ వారు అప్పటికింకా స్వర్గంలో ప్రవేశించి ఉండరు. అయితే తమకూ స్వర్గం లభిస్తుందన్న ఆశతో ఉంటారు. వారి దృష్టి నరకవాసులపై పడినప్పుడు, ''ఓ ప్రభూ! మమ్మల్ని ఈ దుర్మార్గులలో చేర్చకు'' అని ప్రార్థిస్తారు.'ఆరాఫ్'పై ఉన్నవారు ఎంతోమందిని (నరకవాసుల్ని) వారి ఆనవాళ్ల ద్వారా గుర్తుపట్టి పిలుస్తూ, ఇలా అంటారు : ''మీ వర్గాలుగానీ, మీ బడాయిగానీ మీకు ఏమాత్రం పనికి రాలేదే! (7:46-49)''

ఈ వాక్యాలలో ఆరాఫ్ వాసులు అంటే షుహదాలు. అంటే, ప్రపంచ జాతులకు దైవ ధర్మం గురించి సాక్ష్యం ఇచ్చిన ప్రత్యేక దైవదాసులు. వారి సాక్ష్యాన్ని కొందరు స్వీకరించారు, కొందరు తిరస్కరించారు. (తఫ్సీరె ఖుర్తుబీ 7/211).

ఈ సాక్షుల (సందేశ దాతల) గురించి ఖురాన్ లో విభిన్న పదాలు వాడటం జరిగింది. ఉదాహరణకు మున్జర్ (హెచ్చరిక చేసేవాడు), ముబష్షిర్ (శుభవార్తలు తెలిపే వాడు), దాయి (సందేశ దాత) మొదలగునవి. ఈ వర్గంలో ముందుగా ప్రవక్తలు వస్తారు. వారి తర్వాత తమ తమ కాలంలో ప్రవక్తలు చూపిన నమూనాలో సందేశ కార్య ప్రత్యేక దాసులు వస్తారు.

ప్రళయ దినం నాడు జరిగే ప్రజల శాశ్వత ప్రతిఫలం సందేశ కార్యనిర్వహణ ఆధారంగానే, వారు ఈ కార్యం ఏ మేరకు నిర్వహించారు అన్న దానిని బట్టే తీర్మానించడం జరుగుతుంది. ఈ సందేశం కార్యం ఇహలోకంలోనే జనాలకు రెండు

వర్గాలుగా విడదీస్తుంది. ఒక వర్గం దాన్ని స్వీకరించేవారు, మరో వర్గం దాన్ని తిరస్కరించినవారు. ప్రళయ దినం నాడు ఈ రెండు రకాల వారు ఒకరి నుంచి మరొకరు విడదీయడం జరుగుతుంది. ఇద్దరికీ వారి కర్మలకు అనుగుణంగా రెండు భిన్నమైన ప్రతిఫలాల తీర్మానం జరుగుతుంది.

ఈ తీర్పు దేవునిదే అయినప్పటికీ ఈ తీర్పు గురించిన ప్రకటన మాత్రం వారికి భగవంతుని ప్రత్యేక దాసుల ద్వారా చేయించడం జరుగుతుంది. ఆ ప్రకటించేవారు ఇహ లోకంలో దావత్ (సందేశం) మరియు షహాదత్ (సాక్ష్యం) కార్యాలు నిర్వర్తించి ఉంటారు. ఇది వారికి ఇవ్వబడే అసాధారణ గౌరవం. ఈ ప్రకటన కోసం తీర్పు దినాన ఎత్తయిన వేదికలు నిర్మించడం జరుగుతుంది .వాటి మీద ఈ ఆరాఫ్ వాసులు నిలబడతారు. అక్కడి నుంచి వారు ప్రతి ఒక్కరిని చూస్తారు. ప్రతి ఒక్కరి గురించి దేవుని తీర్పును జనాలకు తెలియజేస్తారు.

సాక్షులు (షుహదా), సందేశ దాతలు దైవ కార్యాన్ని తమ పనిగా భావించి శ్రమ చేశారు. వారి శ్రమకు గానూ ఆ ఉన్నత స్థానలపై నిలబడి సత్య సందేశపు చివరి ప్రతిఫలం గురించి జనాలకు తెలియజేసే విశేషాధికారం వారికి బహుమానంగా లభిస్తుంది. వారు ప్రపంచంలో లక్ష్యం పరంగా ఉన్నతస్థాయిలో ఉన్నారు. మరియు పరలోకంలో దాని యొక్క ప్రతిఫలం పరంగా ఉన్నతమైన స్థాయి పొందుతారు.

దేవుణ్ణి విశ్వసించాక దాసునిపై విధి అయ్యే ఆచరణల గురించి ఖురాన్ లో రెండు రకాల పదాలతో వ్యక్త పరచడం జరిగింది. దైవ విధేయత, దైవసహాయం. దైవ విధేయత అంటే ప్రవక్త ద్వారా దైవం తరఫు నుండి అందిన మొత్తం ఆదేశాలను, హద్దులను పాటించాలి. దేవుడు ఏ ఆదేశాలను అయితే మనుషులు తమ జీవితాల్లో పాటించాలని నిర్ణయించాడో వాటిని తప్పక పాటించాలి. వేటికి దూరంగా ఉండమని దేవుడు వారించాడో లేదా తన ప్రవక్త ద్వారా ప్రకటింప చేశాడో వాటికి దూరంగా ఉ ండాలి.

నుస్రతె ఖుదా అంటే దేవునికి సహాయం చేయటం. ఇది విశ్వాసికి లభించే ఒక అపూర్వ గౌరవం. దేవునికి సహాయం అంటే ఖుర్ఆన్లో చెప్పబడిన అల్లాహ్ వైపు పిలవడం (సందేశ కార్యము ) వినా మరేమీ కాదు. ఎందుకంటే ఇది దాసుని ద్వారా

దేవుడు జరిగించే అనివార్య క్రియ. అందుకే దీనిని నుస్రతె ఖుదా అని వర్ణించటం జరిగింది.

ఆరాధన నైతికత వ్యవహారాలలో దైవాజ్ఞ పాటింపు స్వయానా దాసుని సొంత అవసరం. వాటిద్వారా దాసుడు తన దాస్యాన్ని నిరూపించుకుని బహుమానాలకు అర్హుడు అవుతాడు. కానీ సందేశ కార్య వ్యవహారం దీనికి భిన్నమైనది. ఖురాన్ ప్రకారం ఇది దైవం నుండి వివాదాన్ని ఎత్తుకోవడం. పరీక్ష నిమిత్తం ఈ పని మానవుల ద్వారా నిర్వహింప చేయడం జరుగుతుంది. ఇది ఒక దైవిక కార్యం. దీనికి కొందరు వ్యక్తులు దైవం తరపున నిర్వర్తించి బహుమానాలు పొందుతారు.

దైవ ప్రవక్త నిస్సందేహంగా యావత్ ప్రపంచం కోసం దేవుని సందేశహరుడు. కానీ, ఆయన ఒక పరిమిత కాలం వరకు ఇహలోకంలో ఉన్నారు. ఆ తర్వాత ఆయన చనిపోయారు. ప్రవక్త చనిపోయిన తర్వాత ఆయన అనుచర సమాజంపై ఈ బాధ్యత పడింది. ప్రవక్త వారు తన జీవితాంతం ఈ పనిని ప్రత్యక్షంగా చేశారు. ప్రవక్త తదనంతరం ఆయన అనుచర సమాజం ద్వారా ఈ పని పరోక్షంగా నెరవేరనుంది. కాబట్టి, దేవుని తరపునుండి వచ్చి, ప్రళయం దాకా సురక్షితంగా ఉండే ధర్మ సందేశాన్ని ముహమ్మద్ అనుచర సమాజం ప్రతి కాలంలో తరాల తరబడి జనాలకు చేరవేస్తూ ఉండాలి.

ఈ వ్యవహారం గురించి ప్రఖ్యాత సీరత్ విద్వాంసుడైన ముహమ్మద్ బిన్ ఇసాక్ (ఈయన క్రీస్తుశకం 768 లో మరణించారు) నకలు చేసిన హదీసులో మరికాస్త విపులంగా ఉంది. ఈ హదీసులో మెస్సియ  గారి సందేశ కార్యకలాపాల (సువార్త ప్రకటన) గురించిన సమాచారం కూడా దైవ ప్రవక్త తెలియజేశారు. ఆ హదీస్ అనువాదం ఈ క్రింది చూడగలరు.

“దైవ ప్రవక్త ముహమ్మద్, హుదైబియా ఒప్పందం అనంతరం (క్రీ.శ.623) తన అనుచరులతో సమావేశమై ఇలా అన్నారు. “ఓ ప్రజలారా! అల్లాహ్ నన్ను పూర్తి ప్రపంచానికి కారుణ్యం చేసి పంపాడు. కాబట్టి ఏసు అనుయాయులు యేసుతో విభేధించినట్టు మీరు నాతో విభేదించకండి. సహాబాలు ఇలా అన్నారు. ఓ దైవప్రవక్తా! అపోస్తులులు (యేసు అనుయాయులు) దేని గురించి విభేదించారు? దానికి దైవప్రవక్త,

నేను మిమ్మల్ని ఏ పని వైపు ఆహ్వానిస్తున్నానో ఏసు కూడా తన పరిశయ్యులకు దాని వైపే ఆహ్వానించారు. దగ్గర ప్రదేశానికి వెళ్లమని ఆదేశించబడిన వాడు వెళ్లడానికి సిద్ధం అయ్యాడు. కానీ దూర ప్రాంతానికి వెళ్ళమని ఆదేశించబడిన వాడు వెళ్ళటానికి నిరాకరించడమే కాక, తన అసహనాన్ని వ్యక్తపరిచాడు. ఆ తర్వాత దైవప్రవక్త వివిధ సర్దారులు, పాలకుల వద్దకు సందేశంతో పాటు తన అనుయాయులను కూడా పంపించాడు.

ఇబ్నె ఇస్హాక్  ఇంకా ఇలా అంటారు. దైవ ప్రవక్త తన అనుచరులను ఆ సందేశ కార్యం కోసం సిద్ధపరచినపుడు ఇలా అన్నారు. “ అల్లాహ్ నన్ను పూర్తి విశ్వానికి కారుణ్యం చేసి పంపాడు. మీరు నా వైపు నుండి ఈ బాధ్యతను నెరవేరిస్తే చాలు. దేవుడు మిమ్మల్ని దీవించు గాక.” (సీరత్ ఇబ్నె హిష్షామ్ 4/278)

దేవుని కార్యం చేస్తున్నామంటే స్వయంగా దేవునికే ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు. భూమి మీద లేదా ఆకాశం కింద ఒక మనిషికి ఇంతకంటే గొప్ప సన్మానం ఏం కాగలదు? ఇది ఎంత గొప్ప సత్కారం అంటే ఇంత కన్నా గొప్ప సన్మానం మరొకటి ఏదీ లేదు.

దేవుడు సర్వశక్తిమంతుడు గోచర అగోచర పనులన్నీ చేసే శక్తి అతనికి ఉంది. ఆయన కోరుకుంటే తన పని చేయించుకోవడానికి రాళ్ళను సైతం వినియోగించుకోగలడు. తన సందేశాలు ప్రకటించడం కోసం ఆయన చెట్టులోని ప్రతి ఆకుకు మాట్లాడే సామర్థ్యాన్ని ఇవ్వగలడు. కానీ ఇది దైవిక విధానం మటుకు కాదు. మానవాళికి తన సందేశాన్ని అందించే ప్రక్రియ స్వయంగా మానవులతోనే చేయించాలని దైవం కోరుకుంటున్నాడు. ఎందుకంటే, మానవుల పుట్టుక పరమార్థమైన పరీక్షకు భంగం వాటిల్లకుండా గోప్యత(6:9) ను ఉంచాడు.

ఈ పరిస్థితులు మనిషి కొరకు మహోన్నత కార్యం తలుపులు తెరిచాయి. ఎవరైతే దావత్ కోసం నిలబడ్డారో వారి ఇహలోక జీవనంలో చాలా ప్రత్యేకమైన సహాయం లభిస్తుంది. మరియు పరలోకంలో వారికి అత్యున్నత గౌరవ మర్యాదలు దక్కనున్నాయి.

ఒక దాసుడు నమాజ్ చదివేటప్పుడు అతను దేవుని ముందు తన అశక్తతను అంగీకరిస్తాడు. దానికి విరుద్ధంగా అతను దావత్ (దైవం వైపు పిలవడం) చేస్తున్నప్పుడు అతనికి తాను దేవుని పని చేస్తున్నాడని గ్రహిస్తాడు. నిస్సందేహంగా ఒక వ్యక్తికి నేను నా దేవుని పనిలో నిమగ్నమై ఉన్నాను, నేను దేవుని యొక్క ప్రణాళికను పూర్తి చేస్తున్నాను అన్న భావన కన్నా రుచికరమైన భావన మరొకటి ఉండదు.

## ముస్లిం సమాజ బాధ్యత

ఖురాన్లోని 'సూరె అన్ఆమ్' లో ఈ విధంగా తెలియజేయడం జరిగింది. ''అందరికన్నా గొప్ప సాక్ష్యం ఎవరిది?'' అని వారిని అడుగు. ''నాకూ- మీకూ మధ్య సాక్షిగా అల్లాహ్ ఉన్నాడు. ఈ ఖుర్ఆను ద్వారా నేను మిమ్మల్నీ, ఇది ఎవరెవరి వరకు చేరుతుందో వారందరినీ హెచ్చరించటానికి గాను ఈ ఖుర్ఆన్ నా వద్దకు వహీ ద్వారా పంపబడింది'' **('ఖురాన్ - 6 : 19)**

ఈ వాక్యంలో దైవ ప్రవక్త ద్వారా ''ఖురాన్ ఎవరికైతే చేరుతుందో వారిని హెచ్చరించేందుకు నాపై అవతరించింది'' అని చెప్పటం జరిగింది. దైవప్రవక్త ముహమ్మద్ తన సమకాలీనులకు నేరుగా తన ప్రయత్నముతో సందేశాన్ని అందించారు. ఇప్పుడు ఆయన తదనంతరం ఆయన అనుచర సమాజం ప్రాతినిథ్యంలో ఈ సందేశం కార్యక్రమం పూర్తి అవనుంది. తీర్పుదినం వచ్చేవరకు ప్రతి కాలంలోని వ్యక్తులు ఈ పనిని చేస్తూ ఉంటారు.

ఈ క్రమంలో ఏ బాధ్యత ప్రవక్త మీద మోపబడిందో, అదే బాధ్యత అనుచర సమాజంపై సంభవించింది. ముహమ్మద్ ప్రవక్త అనుచర సమాజం ఎట్టి పరిస్థితుల్లో ఖురాన్ సందేశాన్ని యావత్ మానవాళికి చేర్చవలసి ఉంది. ఈ విషయంలో ఉమ్మత్, మరీ ప్రత్యేకించి దానిలోని ఉలమాలు (పండిత వర్గం) తాము మానవాళికి మార్గదర్శనం చేసే తీవ్ర కాంక్ష కలిగి ఉన్నామనే విషయాన్ని చరమ హద్దుల దాకా వెళ్లి నిరూపించాలి. 18:6 ప్రకారం ఈ ప్రయత్నంలో వారు తమను తాము హాని కలిగించుకునేంత నిమగ్నమయ్యారన్న భావన వారిలో ప్రస్ఫుటం అవ్వాలి.

ముస్లిం సమాజం పై మోపిన విస్తృత ప్రచార బాధ్యత తమకు ఇష్టమైతే చేయడానికి లేదా వదిలివేయడానికి వికల్పిక కార్యం కాదు. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వర్తించబడాల్సిందే. ఏవిధంగానైతే ప్రవక్త వారికోసం ఈ వ్యవహారంలో ఏ సాకులు ఆమోదయోగ్యం కాలేదో, అదేవిధంగా ఆయన అనుచర సమాజానికి కూడా ఏ విధమైన సాకులు ఆమోదయోగ్యం కాజాలవు. వారు ఈ విస్తృత ప్రచార విధిని వదిలేసినట్లు అయితే, వారి ఏ ఇతర ధార్మిక క్రతువులు కూడా వారి మోక్షానికి సరిపోవు.

ప్రతిరోజు కొన్ని వేల మంది దైవవాణి విని, వారు దాన్ని స్వీకరించి, దేవుని పట్టునుండి రక్షించబడే అవకాశము రాకముందే మరణిస్తున్నారు. కాబట్టి ఈ పరిస్థితుల్లో ముస్లింలు అన్ని సాకులు వదిలి దైవం వైపు పిలవటానికై ఉద్యమించాలి.

## తప్పనిసరి విధి

సూరె మాయిదాలో ఈ విధంగా ఉంది. "ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరఫు నుంచి నీపై అవతరింప జేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి. ఒకవేళ నువ్వు గనక ఈ పని చెయ్యకపోతే, దైవప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించని వాడవవుతావు. అల్లాహ్ నిన్ను ప్రజల (కీడు) నుంచి కాపాడుతాడు. నిశ్చయంగా అల్లాహ్ తిరస్కారులకు సన్మార్గం చూపడు. (ఖురాన్ - 5 : 67)

దైవ ప్రవక్త పంపబడిన ముఖ్యోద్దేశ్యం భగవంతుడి నుండి అందిన మార్గదర్శకాలను ప్రజలకు చేరవేయడమే. ఇదే దైవ ప్రవక్త చేయాల్సిన నిజమైన పని. ఒకవేళ ప్రవక్త ఈ పని చేయకపోతే, అంటే ఏ సందేశాన్నైతే ఇతరులకు చేరవేయాలో అది చేయకపోతే అతను తన మిషన్ కంప్లీట్ చేయనట్లే.

ప్రవక్తల పరంపర అంతమయ్యాక ముహమ్మద్ అనుచర సమాజం ప్రవక్త స్థానంలో ఉంది. అంటే, ప్రవక్తలు తమ కాలంలో ఏ పని అయితే చేసారో అదే పని ముస్లిం సమాజం చేయాలి. దీని ద్వారా తెలిసిందేమిటంటే, స్వయంగా ప్రవక్త మాదిరి, ప్రవక్త ప్రతినిధులుగా దేవుని సందేశ ప్రచారం చేయటం ద్వారానే మన సమాజం వాస్తవ ఉమ్మతె ముహమ్మది అవుతుంది. ఈ ఉమ్మత్ ప్రతి కాలంలో దైవ ధర్మాన్ని దాని గౌరవప్రదమైన రూపంలో జనాల వరకు చేరవేస్తూ వచ్చింది. ఒకవేళ ఉమ్మత్

ఆ పని చేయకపోతే ఖురాన్లో ప్రస్తావిత వాక్యంలోని పదాలు నిజమవుతాయి. అంటే, ముస్లిం సమాజం దైవం దృష్టిలో ఉమ్మతె మొహమ్మది స్థాయిని కోల్పోతాది.

“మరియు మిమ్మల్ని లోపలనుండి కాపాడుతాడు.” దీని అర్థం మరోలా చెప్పాలంటే ఈ వ్యవహారంలో మీరు ఏ కారణం కూడా సాకుగా చూపరాదు. ఈపనిలో మీరు చూపే ప్రతి సాకు ఆమోదయోగ్యం కానిదే. మీరు చేయాల్సిందల్లా ప్రతి సాధ్యాసాధ్యమైన సాకులను దేవుని ఇంట్లో వేసి దావత్ పనిలో నిమగ్నం అవ్వడమే. ఇది తప్ప మరో గత్యంతరం లేదు.

## అల్లాహ్ వైపు పిలిచే ప్రక్రియ

ప్రస్తుత కాలం అల్లాహ్ వైపు పిలిచే పని నిమిత్తం ఎంతో అనువైన కాలం. నేడు ప్రతి చోట మత స్వాతంత్రం (freedm of religion) ఉంది. కమ్యూనికేషన్ సౌకర్యాలు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నాయి. ప్రభావంతమైన సందేశాత్మక లిటరేచర్ కావలసినంత ప్రింట్ అయ్యింది. నేడు ఏ వ్యక్తికి సాకులు చూపె తావు మిగల్లేదు. సందేశ కార్య నెరవేర్చే సామర్థ్యాలు మాలో లేవని సాకుగా చూయించె అవకాశం ఏ స్త్రీ కానీ పురుషుడికి గానీ ఇక లేరు.

మీ పనులన్నీ వదులుకొని, అన్ని శాస్త్రాలు ఔపోసన పట్టి, గొప్ప శాస్త్రీయ సామర్థ్యాలు మీలో జనించాకే మీరు దావత్ పని చేయాల్సిన అవసరం నేడు లేదు. మీ తరఫునుండి జరగాల్సిన ఈ పని ఆల్రెడీ పూర్తయింది. మీ జీవన శైలిలో ఏ విధమైన మార్పులు చేయకుండానే మీరు దావత్ పని ఇక చక్కగా చేయవచ్చు.

సి.పి.ఎస్ తరఫున వివిధ భాషలలో శక్తివంతమైన లిటరేచర్ ప్రింట్ చేయడం జరిగింది. మీరు ఆ లిటరేచర్ సంపాదించి, మీరు ఎక్కడున్నా దానిని మీ వెంట పెట్టుకోండి. మీరు ఏ వ్యక్తిని కలిసినా, అయ్యా! ఇది ఒక ఆధ్యాత్మిక బహుమతి (sir this is a spiritual gift for you) అని ఇచ్చేయండి.

మీరు ఈ లిటరేచర్ ని మీ ఆఫీసులో మీ షాప్ లో మీ కార్యాలయాల్లో అందుబాటులో ఉండే విధంగా పెట్టండి. వచ్చిపోయే వారు స్వయంగా తీసుకొని

ఆసక్తిగా అధ్యయనం చేస్తారు. నేడు ఇదెంతో అవసరం. మనం ఈ అవసరాన్ని సందేశ కార్యము కోసం పూర్తిగా వినియోగించుకోవాలి.

## సందేశం మరియు ఆచరణ

ముందు ముస్లింలను సంస్కరించండి. వారి సంస్కరణ అయ్యాక లోకులు వారిని చూసి తమంతట తామే ఇస్లాంలోకి వస్తారు' అనే మాట నేడు సర్వసామాన్యం అయ్యింది. నియమాల అనుసారం ఈ మాట సరైనది కాదు. వాస్తవం ఏమిటంటే, సందేశం అనేది స్వతహాగా ఒక బాధ్యత. ఏ విధంగా నమాజ్ ఎట్టి పరిస్థితుల్లోనూ చదువుతామో ఆ విధంగానే దావత్ పని తప్పక చేయాల్సిందే. దీని నుండి దూరంగా ఉండేందుకు ఏ సాకూ (excuse) సరితూగదు. ముందు ముస్లింలు సంస్కరించబడితే వారిని చూసి జనాలు తమంతట తాము ఇస్లాం లోకి వస్తారని తర్కించే వ్యక్తులు తమ వాదనను సరైనదిగా భావిస్తే వారు నమాజులు చేయని వారిని కూడా నమాజ్ వైపు పిలవకూడదు. వారి నమాజ్ వారు చదువుకుంటే చాలు. వారిని చూసి ఇతరులు కూడా నమాజ్ చదువుతారని భావించాలి.

సంస్కరించబడిన ముస్లింలను చూసి ముస్లిమేతరులు ఇస్లాం స్వీకరిస్తారు అనేది ఒక అపోహ. భువిలో ఒక లక్ష కంటే ఎక్కువగా ప్రవక్తలు వచ్చారు. వారంతా నికార్సయిన నైతిక విలువలు కలిగి ఉన్నవారే. కానీ ప్రవక్తలను చూసి జనాలు ధర్మం స్వీకరించడం అనేది ఎప్పుడూ జరగలేదు. ప్రవక్త నూహ్, ఇబ్రహీం, మూస, యేసు మొదలగు ప్రవక్తల పరిస్థితి ఏంటో ఈ క్రింది వాక్యం లో చూడండి.

(అలాంటి) దాసుల పరిస్థితి కడు శోచనీయం! తమ వద్దకు ఎప్పుడు, ఏ ప్రవక్త వచ్చినా వారతన్ని పరిహసించకుండా ఉండ లేదు. (ఖురాన్ - 36 : 30)

అసలు సున్నితమైన విషయం ఏమిటంటే, ఒక వ్యక్తి మంచి పనుల గురించి బోధించే ముందు స్వయంగా అతను వాటిని ఆచరిస్తూ ఉండటం. కానీ ఆచరణే దావత్ కి షరతు అన్నది సరికాదు. సందేశ దాతలు దాన్ని ఆచరిస్తున్న, ఆచరించక పోయినా దావత్ పని ఎట్టి పరిస్థితుల్లోనూ జరుగుతూ ఉండాలి.

ప్రఖ్యాత ఖురాన్ వ్యాఖ్యాత ఇబ్నె కసీర్ సూరె బఖరాలోని 44 లో వాక్యానికి భాష్యం ఈ విధంగా రాశాడు. "మంచి వైపు ఆహ్వానించటం దానిని ఆచరించడం రెండూ తప్పనిసరి విధులు. వాటిలో ఒకటి వదిలిపెట్టేసి నంతమాత్రాన మరొకటి రద్దు అయిపోదు". ప్రతి తరం పండితుల అభిప్రాయం ఇదే.

వాస్తవం ఏమిటంటే పండితుడు ఆచరించకపోయిన మంచి గురించి ప్రేరేపిస్తాడు. తాను నేరస్తుడు ఐనప్పటికీ చెడు నుండి వారిస్తాడు. సయీద్ బిన్ జుబైర్ అనే తాబయీ (సహబాల అనుచరుడు) చాలా చక్కగా చెప్పిన విషయం ఏమిటంటే "ఏ వ్యక్తి అయిన తనలో ఏ చెడు లేనప్పుడే మారూఫ్ (మంచి) గురించి ఆదేశించాలి, మున్కర్ (చెడు) నుండి వారించాలి అనంటే అది ఒక్కరి వల్ల కూడా సాధ్యం అయ్యేది కాదు. - తఫ్సీర్ ఇబ్నె కసీర్ 1/85

అసలు విషయం ఏమిటంటే, దావత్ కార్యం ఒక బాధ్యత భావంతో ప్రత్యక్షమయ్యే కార్యమే కానీ సామర్థ్యాల అనుగుణంగా అయ్యే పని కాదు. మదూ (సందేశ గ్రహీత) తన మతాన్ని వదిలేసి ఇస్లాం స్వీకరించినప్పుడు అతను ఇస్లాం ప్రామాణికత ఆధారంగా అలా చేస్తాడు కానీ ముస్లింల ఆచరణలు చూసి కాదు. దాయి ఆచరణలు చూసి జనాలు సత్యాన్ని స్వీకరించే పార్టీ అయితే మొత్తం ప్రవక్తల చుట్టూ జనసందోహం వచ్చేది. కానీ చివరి ప్రవక్త ముహమ్మద్ ను మినహాయించి ఏ ప్రవక్త చుట్టూ జనాలు గుమిగూడ లేదు అనేది అందరికీ తెలిసిన విషయమే. గణాంకాల ప్రకారం కేవలం ఒక్క యునైటెడ్ స్టేట్స్లోనే సంవత్సరానికి దాదాపు లక్ష మందికి పైగా ఇస్లాం స్వీకరిస్తున్నారు. ఒకవేళ ముస్లింల ఆచరణలు చూసే ఇస్లాం స్వీకరించడం జరుగుతుంది అనేది వాస్తవం అయితే ప్రస్తుత కాలంలో అమెరికా మరియు ఇతర ప్రాంతాల్లో ఉన్న ముస్లింల ఆచరణ చూసినంతనే ఇస్లాం స్వీకరించేంత గొప్పగా ఉందా?

వాస్తవం ఏమంటే, ఈ సందేశం అనేది ఏది ఏమైనా ప్రతి వ్యక్తికి ఇవ్వాల్సిందే. దావత్ కోసం అమలు అనే షరతు విధించరాదు. అల్ బైహకీ, ఇబ్నె అసాకర్లు జాబిర్ బిన్ అబ్దుల్లా ద్వారా చేసిన ఉల్లేఖనం ఇలా ఉంది. "హజ్రత్ హుజైఫా మాత్రం ఇలా అన్నాడు మేము సత్య ధర్మ జ్ఞానం కలిగి ఉన్నాం. దీనిని మేము పూర్తిగా ఆచరించలేక

పోయినప్పటికీ మేము మీకు అందిస్తున్నాం. - హయాతుస్సహబా 3/268

## ప్రతి ఇల్లు సందేశ కేంద్రం

మహనీయ మూస క్రీ.పూ.15వ శతాబ్దికి చెందిన వారు. నేటికీ రమారమి మూడు వేల ఐదు వందల సంవత్సరాలకు మునుపు కాలంలో పురాతన ఈజిప్టులో ప్రవక్తగా నియమితులయ్యారు. ఆ కాలంలో మిసర్ (ఈజిప్టు)లో బనీ ఇస్రాయిల్ లక్షల సంఖ్యలో నివసించేవారు. వారు ఆ కాలపు విశ్వాసులు. అప్పుడు వారికి "మీరు మీ గఅహాలను ఖిబ్లాగా చేసుకోండి" అని ఖురాన్ 10:87 లో ఆదేశం ఇవ్వడం జరిగింది.

మనం దేని వైపు దృష్టి పెట్టాలో ఆ ప్రదేశాన్ని ఖిబ్లా అనటం జరుగుతుంది. ఖిబ్లా అంటే ఫోకస్ ఆఫ్ అటెన్షన్ లేదా సెంటర్ ఆఫ్ అటెన్షన్ అని చెప్పవచ్చు. ఆ కాలమాన పరిస్థితుల్లో దీని అర్థం తమ ఇళ్లను సందేశ, సంస్కరణ కార్యాలకు కేంద్రాలుగా మార్చుకోమని చెప్పడం. ఇది నాటి సమస్యకు పరిష్కారం. ప్రతి కాలంలో ప్రతి చోట దీని ఆవశ్యకత ఉంది. ప్రస్తుత కాలంలో కూడా మనం దావత్ పని సమర్థవంతంగా నిర్వహించాలి అనుకుంటే ఇదే చేయాలి.

సమకాలీన పరిస్థితులలో దానికి గొప్ప ప్రత్యామ్నాయం ఏమిటంటే ప్రతి వ్యక్తి తమ తమ ప్రదేశాల్లో లైబ్రరీ పేరుతో ఒక వసతిని ఏర్పాటు చేయాలి. ఇంటిలోనో, బయటో చివరికి ఒక గది అంతా ఇళ్ళు ఉన్నా పర్వాలేదు. ఓ మూలన పుస్తకాల కోసం ఒక అల్మారా నిర్మించి దాన్ని కూడా లైబ్రరీల తీర్చిదిద్దవచ్చు. ఈ లైబ్రరీ దావత్ (సందేశం) మరియు తర్బియత్ (సంస్కరణ) ల ప్రాక్టికల్ కేంద్రం అవుతుంది. ఇలాంటి సందేశం కేంద్రాలు నేడు ప్రతిచోట స్థాపించడం ఎంతో అవసరం.

## సందేశ కార్యం కోసం వలస పోవటం

నేటి యుగంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాక అనేక మంది ఇస్లామిక్ దేశాల ముస్లింలు తమ దేశాలను వదిలేసి అభివృద్ధి చెందిన దేశాలకు వలస వెళ్లారు. ఇలాంటి వలస ముస్లింల సంఖ్య దాదాపు పదిహేను మిలియన్లు. ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ (స) హజ్జతుల్ విదా (వీడ్కోలు హజ్) సందర్భంగా తన సహచరులతో

“అల్లాహ్ నన్ను సర్వ మానవాళి కోసం పంపాడు. కాబట్టి నా సందేశాన్ని సర్వమానవులకు చేర వేయండి” అన్నారు. దీని తర్వాత ప్రవక్త సహచరులు ఒక పెద్ద సంఖ్యలో అరబ్ నుండి విదేశాలకు వ్యాపించారు.

ఒక హదీసులో ఏ వ్యక్తి చేసె హిజ్రత్ అల్లాహ్ మరియు అతని ప్రవక్త వైపు ఉందో అది అల్లాహ్ మరియు ప్రవక్త కోసం చేసిన వాస్తవ హిజ్రత్ గా ఖరారు అవుతుంది. ప్రపంచాన్ని పొందటం కోసం చేసె హిజ్రత్ ప్రాపంచిక హిజ్రత్ అవుతుంది. సహీహ్ ముస్లిం : 1907

ఈ హదీసు వెలుగులో సహబాల హిజ్రత్ అల్లాహ్ వైపు పిలవడం కోసం ఉండింది. కాబట్టి వారికి దావత్ ఇలల్లాహ్ పుణ్యం లభిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే ప్రవక్త సహచరులు ఇచ్చేవారు (giver) గా బయటి దేశాలకు వెళ్లారు. నేటి ముస్లింలు పొందేవారు (taker) గా విదేశాలకు వెళ్తున్నారు. నేటి కాలంలో వలస వెళ్తున్న ముస్లింలు ప్రవక్త సహచరులకు అందిన బహుమానం అల్లాహ్ వద్ద తమకు దక్కాలి అనుకుంటే తమ వలసను ఇస్లామైజ్ చేయాలి. అంటే వారి దేశాలలో సందేశ దాతలై ఉండి, అక్కడి ప్రజలకు అల్లాహ్ సందేశాన్ని వినిపించాలి.

## ఖురాన్ సందేశ గ్రంథం

క్రీస్తు శకం ఏడవ శతాబ్దిలో అవతరించిన ఖురాన్ ఒక దావత్ గ్రంథం. ఇది అవతరించిన సమయంలో ఇదే అన్నిటికంటే గొప్ప సందేశానికి ఆధారంగా ఉండేది. ప్రవక్త, ఆయన సహచరుల సందేశ విధానం గురించి కథనాల్లో “వారు జనాల ముందు ఇస్లాం ప్రెజెంట్ చేసి ఖురాన్ లోని కొంత భాగాన్ని చదివి వినిపించారు”. అని నమోదై ఉంది.

ఆంగ్లభాషా ప్రస్తుత కాలంలో ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ గా గుర్తించబడుతుంది. ఆంగ్ల భాషలలో సుమారు 50కి పైగా ఖురాన్ అనువాదాలు అందుబాటులో ఉన్నాయి. కానీ జాతి గత భావన మూలంగా ఈ ఆంగ్ల తర్జుమాలు సందేశ గ్రహీతకు సులవుగా అర్థమయ్యే రీతిలో లేకుండా పోయాయి. ఈ లోపాన్ని అధిగమించేందుకు సుదీర్ఘ ప్రయాస తరువాత సి.పి.ఎస్ ఇంటర్నేషనల్ న్యూఢిల్లీ 2008 లో ఆంగ్ల భాషలో ఖురాన్ కొత్త ఆంగ్ల అనువాదాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ అనువాదం

ఏ ముస్లిమేతరునికి చేరిన అతను దీనిని ఉత్సాహంగా తీసుకుని ఆసక్తిగా చదువుతాడు. వాషింగ్టన్ లోని pew forum on religion and public life అనే సంస్థ నిర్వహించిన ఒక సర్వేలో తేలిందేమిటంటే, నేడు ప్రపంచ జనాభాలో ముస్లింల సంఖ్య ఒకటిన్నర బిలియన్ల కంటే ఎక్కువగా ఉంది. ప్రస్తుత ప్రపంచ జనాభాలో ప్రతి నలుగురిలో ఒకడు ముస్లిం అని దీని అర్థం. World over one in four persons is a Muslim. ప్రతి ముస్లిం కనీసం లో కనీసం నలుగురు ముస్లిమేతరులకు ఖురాన్ను అందిస్తే చాలా తక్కువ వ్యవధిలో ప్రపంచంలోని మొత్తం స్త్రీపురుషులకు చేర్చవచ్చు.

దావత్ లక్ష్యం కన్వర్షన్ కాదు అన్నది సుస్పష్టం. దావత్ లక్ష్యం ఖురాన్ లోని 19:97 ప్రకారం ఇంజారో తబ్షీర్ అనగా హెచ్చరించటం శుభ వార్తలు తెలియజేయడం మాత్రమే. ఖురాన్ను చేరవేశాక నియమాల ప్రకారం నిస్సందేహంగా ఈ పని పూర్తయినట్లే. సందేశ దాతలు చేయవలసిన పని దైవ సందేశాన్ని శాంతి సామరస్యంగా సందేశ గ్రహీతకు చేరవేయడం వరకే. దీని తర్వాత ఎలా రెస్పాండ్ అవ్వాలన్నది సందేశ గ్రహిత మీద ఆధారపడి ఉంటుంది.

ప్రళయం సంభవించే చేరువలో ఇస్లాం కలిమ ప్రతి ఇంటికి చేరుతుంది అని చెప్పబడింది. ఇస్లాం కలిమా అంటే దైవ గ్రంథమైన ఖురానే. ఇప్పుడు ప్రతి ముస్లిం, ఇస్లాం కలిమను ప్రతి ఇంటికి చేర్చే పనిలో తమ వంతు కృషి చేయటం తప్పనిసరి విధి. ఒక దాయి చదువుకున్న వాడైనా, కాకపోయినా ఇస్లాం వైపు ఆహ్వానించటానికి ఇది అత్యంత సుసాధ్యమైన ప్రక్రియ.

## మస్జిద్ సందేశ కార్యాలయం

ఒక యాత్రికుడు ఇలా రాశాడు. నేను ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలను సంచరించాను. వేరే దేశస్తులు ఎక్కడికి వెళ్ళిన అక్కడ వారు పెద్ద పెద్ద కోటలు కట్టారు. కానీ అరబ్ నుండి వెళ్ళిన ముస్లింలు విభిన్న దేశాల్లో ప్రవేశించాక వారు ప్రతి చోటా మస్జిద్ లు నిర్మించారు. ఈ మస్జిద్లు ఇస్లాం ధర్మానికి కేంద్రాల వంటివి. ఇస్లాం రాజకీయేతర సామ్రాజ్య హెూదాను కలిగి ఉంది. ఈ మధ్యలో విశ్వవ్యాప్తంగా ఈ రాజకీయేతర సామ్రాజ్యానికి శాఖలుగా దాదాపు పూర్తి ప్రపంచంలోనే ప్రతి నగరంలో పట్టణంలో వ్యాపించాయి.

ఈ మస్జిద్లు ఒక విధంగా ఇస్లాం ఆరాధనాలయాలు. మరో విధంగా ఇస్లాం సందేశ కేంద్రాలు. వీటి ద్వారా ఏవిధంగానైతే విశ్వవ్యాప్తంగా నమాజ్ స్థాపించబడిందో అదేవిధంగా ఇస్లాం సందేశాన్ని విశ్వవ్యాప్తంగా ఆర్గనైజ్ చేయవచ్చు. మరీ ముఖ్యంగా శుక్రవారాలు, పండగ రోజులు ఈ పని కోసం చాలా అనుకూలంగా ఉంటాయి. ఈ రెండు సందర్భాలలో ముస్లింలు పెద్ద సంఖ్యలో మసీదుల్లో సమావేశమవుతారు. దీనితో పాటు అంతర్జాతీయ పర్యాటకులు తమ ప్రయాణాల సమయంలో వివిధ చారిత్రక మసీదులను కూడా సందర్శిస్తారు. ఈ వ్యక్తుల ద్వారా ఇస్లాం సందేశం చాలా వేగంగా ప్రపంచమంతటా విస్తరించి గలదు.

నమాజులాగే దావత్ కూడా విశ్వాసులపై 2:143 ప్రకారం విధి చేయటం జరిగింది. మసీదులు సందేశ ప్రచారం, ఆరాధన అనే రెండు విధులను నిర్వర్తించడానికి సహజ కేంద్రాలుగా పనిచేస్తాయి.

ఈ లక్ష్యం కోసం సి.పి.ఎస్ ఇంటర్నేషనల్ ద్వారా పెద్ద సంఖ్యలో పాంప్లెట్లు, బ్రౌచర్లు అందమైన రీతిలో అచ్చు వేయించటం జరిగింది. వీటిలో ఇస్లాం బోధనలు సాధారణ ఆధునిక శైలిలో వివరించబడ్డాయి. ఈ ప్లాంప్లేట్లు మరియు బ్రౌచర్లు ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉన్నాయి. ఈ సందేశం కార్యంలో మసీదు ఇమాములు సులభంగా పాల్గనవచ్చు. వారు ఈ లిటరేచర్ తెప్పించుకొని జనాలకు పంచి పెట్టవచ్చు.

ఈ విధంగా మసీదుల ఇమాములు ప్రార్థనలలో నాయకత్వం వహించటం, ఇస్లాం సందేశాన్ని వ్యాప్తి చేయడం అనే రెండు పనులు ఏకకాలంలో చేయవచ్చు.

## సందేశం - ప్రార్థన

సందేశానికి సంబంధించి ఇది ఒక ముఖ్యమైన ఫార్ములా. ఎక్కడైతే దావత్ కు అవకాశం ఉందో అక్కడ దావా వర్క్ చేయాలి. అవకాశం లేని చోట దుఆ వర్క్ చేయాలి.

దువా లేదా ప్రార్థన ఏవిధంగానైతే ఇతర విషయాలు అన్నింటికీ సంబంధించినదో, అదేవిధంగా దావత్ తో కూడా దానికి సంబంధం ఉంది. వాస్తవం ఏమిటంటే దుఆ

అనేది దావత్ లోని అంతర్గత భాగం. దుఆ లేకుండా దావత్ పని సమర్థవంతంగా జరగదు. దుఆ అనేది దాయి కలిగి ఉన్న గొప్ప ఆస్తి.

దాయి తన మదూ గురించి గొప్ప శ్రేయోభిలాష కలిగి ఉంటాడు. ఈ భావనే దానిని మదూ గురించి దుఆ చేయటానికి ప్రేరేపిస్తుంది. దావత్‌ని స్వీకరించటం ఎల్లప్పుడూ అల్లాహ్ సహాయం పై ఆధారపడి ఉంటుంది. అల్లాహ్ సహాయంతోనే ఏ వ్యక్తి హృదయమైన సత్యాన్ని స్వీకరించడం కోసం తెరుచుకుంటుంది. అల్లాహ్ సహాయంతోనే ఎవరి కండిషనింగ్ అయినా వీగిపోతుంది. అల్లాహ్ సహాయంతోనే ఒక వ్యక్తి దావత్ను పరిగణలోకి తీసుకుంటాడు. ఈ విషయమై దాయి తన మదూ కోసం దేవుని ప్రార్థిస్తూ ఉండాలి.

## ఫలవంతమైన ప్రక్రియ

నా అనుభవం రీత్యా ఫలవంతమైన ప్రయత్నమే సరైనది. బైబిల్ లో ఈ విధముగా చెప్పబడినది. “మీరు విస్తారముగా విత్తినను కొంచెమే పండెను.”

You have sown much and

Bring in little (haggai 1:6)

దీని ద్వారా మనుషులు ఎంతో పరిశ్రమ చేసి కొంత మేరకే ప్రతిఫలం పొందుతారనే వాస్తవం తెలుస్తుంది. ఇలా ఎందుకు జరుగుతుందంటే, సాధారణంగా జనాలు తమ పనులకు వచ్చే ప్రతిఫలంని దృష్టిలో పెట్టుకోరు. కాబట్టి నేను మీ అందరితో కోరేది ఏమిటంటే, మీరు చేసే పనుల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని చేయండి. ఖచ్చితంగా ఫలితం లభిస్తుందని తెలిసిన పనే చేయండి.

## ప్రవక్త సోదరుల పాత్ర

దైవ ప్రవక్త ముహమ్మద్ (స) తన సోదరుల గురించి ప్రస్తావించిన ఒక హదీసు ఉంది. ఆ హదీసులోని పదాలు ఇలా ఉన్నాయి. “మీరు నా సోదరులను చూడాలి అని నేను కోరుకుంటున్నాను. అది విని ప్రవక్త సహచరులు, ఓ ప్రవక్త! మేము మీ

సోదరులం కామా? అన్నారు. మీరంతా నా సహచరులు. కానీ నా సోదరులు ఇంతవరకు (ఉనికిలోకి) రాలేదు.” -సహీహ్ ముస్లిం 367

పై హదీసులో ప్రవక్త ఎవరినైతే తన సోధరులని ప్రస్తావించారో, వారు తర్వాత కాలంలో జ్ఞానం ఆధారంగా ప్రవక్తను గుర్తించిన విశ్వాసులు. దేవుని శాశ్వత సందేశాన్ని వారు సర్వమానవాళికి తెలియజేసేందుకు పూనుకుంటారు. ఇఖ్వానె రసూల్ (ప్రవక్త సోదరులు) అనేది టైటిల్ కాదు, అది ఒక బాధ్యత.

ఇఖ్వానె రసూల్ అనే పదం దాదాపు వెయ్యి సంవత్సరాలుగా మిస్టరీగా మిగిలిపోయింది. చరిత్రలోని ఏ కాలంలో కూడా ఈ ఇఖ్వానె రసూల్ అంటే ఎవరు, వారు భవిష్యత్తులో ఏం చేయనున్నారు అనేది ఖచ్చితంగా నిర్ధారితం కాలేదు.

దీని ద్వారా ప్రస్ఫుటమైన విషయం ఏమిటంటే, శాస్త్రీయ యుగం (post scientific era)లో అల్లాహ్ వైపు పిలిచే ప్రవక్త రోల్ ఇంకా ఖాళీగానే ఉంది. అంటే ఈ కాలంలో కూడా ధైర్యంగా సత్యాన్ని దాని స్వచ్ఛమైన, కల్తీ లేని రూపంలో మానవులకు అందించడం. శాస్త్రీయ యుగంలో ఉద్భవించిన దావతి టీం (సందేశ బృందం)ఇఖ్వానె రసూల్ టైటిల్ కోసం అర్హమైనది. మీలోని ప్రతి స్త్రీ పురుషుడు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి.

ఈ సాధ్యతను నిజం చేసుకోవడానికి ముందుగా మీరు ఇస్లాం జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. దాని తర్వాత ఖురాన్ ఇంగ్లీషు అనువాదాన్ని ప్రచురించండి, గుడ్ వర్డ్స్ పబ్లికేషన్ ద్వారా ప్రచురితమైన ప్రచురణలు ఇతర వ్యక్తులకు చేరవేసే పని చేయండి.

దీనికోసం మీలో సర్వ మానవాళి పట్ల పరోపకారం అనే స్పిరిట్ ఉండటం అనివార్యం. మీరు సర్వ మానవాళి పట్ల నిజమైన శ్రేయోభిలాషులై నిలవండి. మీ హృదయాల్లో ప్రతి ఒక్కరి కోసం ప్రేమ, దయ ఉండాలి. అల్లాహ్ వాక్కు ప్రవేశించని గృహం కానీ, గూడారం కానీ ఈ భూమిపై ఉండదు (ముస్నద్ అహ్మద్ 23183) అన్న హదీసె మీ టార్గెట్.

ఇదేమి అనిర్వచనీయ విషయం కాదు. ఇది దావత్ ద్వారా సాధ్యం అయ్యే దానికి వ్యక్తీకరణ. ఇది ప్రచార ప్రసార వ్యవస్థ ఉద్భవించే కాలం గురించి భవిష్యవాణి. దాన్ని వినియోగించుకుని ప్రతి మనిషి వరకు ఇస్లాం వాక్యాన్ని చేరవేయడం సాధ్యమవుతుంది. దావత్ ఇలల్లాహ్ కు మనం ప్రాధాన్యత ఇచ్చి, మిగతా వాటికి ద్వితీయ స్థాయిని ఇవ్వటం ద్వారా ఈ పని సుసాధ్యం అవుతుంది.

## భిన్నాభిప్రాయాలను సాకులుగా చూపటం

దావత్ మిషన్ కోసం ఇత్తెహాద్ (ఐకమత్యం) చాలా అవసరం. ఇత్తెహాద్ అనంటే బేధాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఏకమవ్వటం. ఐకమత్యమే మన బలం. వైరుధ్యమే మన బలహీనత అనే విషయాన్ని మీరు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి.

United we stand, divided we fall

"ఎవడైతే సమూహం నుండి వేరు అవతాడో, అతను అగ్నిలోకి వెళతాడు (తిర్మీజి 2167)." మీరు ఈ హదీసును మీ మనసులో ఎల్లవేళలా గుర్తుంచుకోండి.

పై హదీసు ఎంతో ముఖ్యమైనది. ఇందులో చెప్పబడిన విషయం అహ్‌నికి సంబంధించిందే కానీ, వర్గ వైరుధ్యం ముమ్మాటికి కాదు. మరో మాటలో చెప్పాలంటే ఏ సమూహం నుండైనా వేరు అవటం తప్పు కాదుగానీ, వర్గ వైరుధ్యాలు ఐక్యతను చిన్నాభిన్నం చేయటమే అసలు పాపం. కాబట్టి మీరు ఎప్పుడూ కూడా మీ వ్యక్తిగత భిన్నాభిప్రాయాలను సాకుగా చూపి దావతి మిషన్ నుండి వేరు కాకూడదు అనే విషయాన్ని అర్థం చేసుకోండి. దేవుడు ఈ వ్యవహారంలో మీరు చూపెట్టే ఏ సాకును అంగీకరించడు.

## అభిప్రాయ త్యాగం

ఒక వ్యక్తి ఏదైనా అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నాక, తన అభిప్రాయమే సరైనదిగా భావిస్తాడు. ఇలా భావించడానికి కారణం అతని మైండ్ కండిషనింగ్. అందుకే ఒక మనిషి తన అభిప్రాయాన్ని త్యాగం చేయడమే గొప్ప త్యాగం అని స్పష్టంగా చెప్పబడింది. అందువల్ల మీరు మీ అభిప్రాయాన్ని త్యాగం చేయాల్సి ఉంటుంది.

నిస్సందేహంగా ఇది ఎంతో పెద్ద త్యాగం. త్యాగం ఆధారంగానే మీరు ఏకమై సందేశ ప్రచార విధిని నిర్వర్తించగలరు.

దేవుని శాశ్వత సందేశాన్ని యావత్తు మానవాళికి చేరవేయడం కోసం ఈ క్రింది వెబ్ సైట్ లో నిర్మించబడ్డాయి.

www.alrisala.org

www.cpsglobal.org

www.alquranmission.org

www.goodwordbooks.com

మీరు వీలైనంత ఎక్కువ మందికి వెబ్సైట్ల గురించి తెలియజేయండి. పైన చెప్పబడిన ప్రచార ప్రసార సాధనాలను వినియోగించుకుని మీరు ఏకమై దైవ సందేశాన్ని భారతదేశంతో పాటు యావత్ ప్రపంచ మానవాళికి చేర వేయండి.

ఇంకా ఢిల్లీలో జరిగే మా వారంతపు సమావేశాలకు తప్పక హాజరై, లెక్చర్లు వినమని చెప్పండి. ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం భారత కాలమానం ప్రకారం ఉదయం పదిన్నరకు ప్రారంభమవుతుంది. ఒకటిన్నర గంట నిడివితో సాగుతుంది. సి.పి.ఎస్ వెబ్సైట్లపై ప్రతి ఆదివారం ఈ లెక్చర్లు వినవచ్చు. ఆన్లైన్లో మీ ప్రశ్నలు కూడా అడగవచ్చు. ఇదివరకు ప్రసారమైన లెక్చర్లు కూడా సి.పి.ఎస్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి.

## భారతదేశంలో సందేశ కార్యం

"ఒక హదీసులో ఈ భవిష్యవాణి లభిస్తుంది. రాబోవు కాలంలో దావత్ పని చేయడం కోసం హిందుస్థాన్ లో ఒక పెద్ద బృందం ఉద్భవిస్తుంది." (సునన్ నిసాయి 3175)

ఏ విధంగా అయితే ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రత్యేక దావతీ బృందం అల్లాహ్ వైపు పిలచే పని చేయనుందో అదే విధంగా భారతదేశంలో కూడా చేసి జనాలకు స్వర్గానికి చేరుకునే మార్గం చూపించనుంది.

భారతదేశంలో దావత్ ఇలల్లాహ్ ద్వారా ప్రజలను శాశ్వతమైన దేవుని దయ నీడలో చేరవేయాలని దైవ నిర్ణయం జరిగినట్టు నాకు తోస్తుంది. పై హదీసులో భారతదేశంలో రాబోయే దావతి బృందం నరకం నుండి సురక్షితంగా ఉంటుంది. స్వర్గపు ద్వారాలు వారి కోసం తెరవబడతాయి. వీరు దేవుని శాశ్వత స్వర్గంలో స్థానం పొందుతారు. కాబట్టి మీరు ఈ సందేశం కార్యంలో పూర్తి నమ్మకంతో సంపూర్ణంగా నిమగ్నం అవ్వాలి.

ప్రతి స్త్రీ పురుషులు ఈ దావతి బృందంలో విడదీయరాని భాగంగా లీనమైపోవాలి. ఒకవేళ మీరు ఈ సందేశ బాధ్యతను పూర్తి చేసినట్లయితే, దేవుడు మీకు ఖచ్చితంగా ఆ సందేశ బలఅందంలో స్థానం కల్పిస్తాడని దైవ ప్రవక్త ద్వారా భవిష్యవాణి తెలుపబడింది.

## సమాప్తం

అల్ ఖురాన్ మిషన్లో భాగస్తులై సహకరించదలచిన వారు మీ పూర్తి సమాచారాన్ని ఫోన్ ద్వారా లేదా ఇమెయిల్ పంపండి. ఖురాన్ విషయంలో మీరు ఏ విధంగా సహకారం అందించాలని అనుకుంటున్నారు స్పష్టంగా తెలియజేయండి.

1, Nizamuddin West Market, New Delhi- 110013

email:info@alquranmission.org,

Ph. 011- 41431165, 09810558483.

# MAULANA WAHIDUDDIN KHAN
## English Books Free Download

**CPS INTERNATIONAL**

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: **WWW.CPSGLOBAL.ORG**

CONTACT US AT: **INFO@GLOBAL.ORG**

## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTED OF GOD
4. MAN AND GOD
5.REMEMBRANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICEOF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5.THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH:PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION ( IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FORPURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMAD:THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMADPOCKET GUIDE

## REDISCOVER ISLAM
## Differentiate between Islam and Muslims

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN:A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1.THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOROF THE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICALNTERPRETATION
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN BETWEEN ISLAM AND
3. THE SECRET OF ASUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING
I IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

God-Centred Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ:THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution

సందేశ కార్యమును ఖురాన్లో దావత్ అనటం జరిగింది. దీని అర్థం అల్లాహ్ వైపు పిలవటం. మానవున్ని తన సృష్టికర్త మరియు యజమానితో కలపటం. అలాఌహ్ వైపు పిలవడం అంటే అల్లాహ్ నేలపై మీకొరకు జీవించే సరైన విధానం మీరు అల్లాహ్కు దాసులై ఉండటమే అని జనాలకి తెలపడం. దైవం వైపు పిలవడం దేనికి అనంటే, దేవుని సృజనాత్మక ప్రణాళిక గురించి మనిషికి అవగాహన కలిగించడమే దీని ఉద్దేశం. దేవునితో మనిషికి ఉన్న సంబంధం ఏమిటో అతనికి తెలియజేయడం. మనిషిని భవిష్యత్తులో దేవుడు ఏం చేయనున్నాడో అవగతపరచటం. ఇది మనిషికి దేవుని పరిచయం చేయించే పని. దేవుని విషయంలో మానవుడు వహిస్తున్న అశ్రద్ధను పటాపంచలు చేయడమే లక్ష్యం. అతని దాస్య జీవితం గురించి అవగాహన కలిగించి దేవునివైపు ఆకర్షితుడయ్యేలా చేయడం. మానవుడు తన దైవాన్ని గుర్తించడమే దావత్ లేదా సందేశకార్య లక్ష్యం. దావత్ లేక సందేశ కార్యము అంటే ఒక వ్యక్తిని తన దైవంతో నేరుగా అనుసంధానం చేసుకునే సమర్థునిగా తీర్చిదిద్దడం. సందేశ కార్యము అంటే కట్టలు తెంచుకున్న దైవ కారుణ్యం అతనికి ఆధ్యాత్మిక రీతిలో చేరుకునేలా చేయడం. సందేశ కార్యము అంటే మనిషి పూర్తి అస్తిత్వం దైవ కారుణ్యంలో తడిసి ముద్దయ్యేలా చేయడం.